
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | శుక్రవారం 02 మే 2025 | సంపుటి :2 | సంచిక: 218 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-

# ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

## - కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక

**న్యూఢిల్లీ,మే1తెలంగాణ వీణ**

ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి



విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు.

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా

# భారత్

## వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

## హాజరైన చిత్రరంగ ప్రముఖులు

**ముంబయి,మే1తెలంగాణ వీణ**

భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది.



# సమ్మె ఆలోచన విరమించుకోండి



## •ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది

## •సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

## •గత అప్పలకు వడ్డీల కోసం అప్పలు చేస్తున్నాం

## •మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే1 తెలంగాణ వీణ**

ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు.

మిగతా 2 లో

# ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు



- ఎంపీ ఈటల రాజేందర్‌పై నమోదైన కేసు
-కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ
- సెక్యూరిటీ గార్డుపై దాడి చేశారన్న ఆరోపణలపై నమోదైన కేసు
- ప్రాథమిక ఆధారాలున్నాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదన
- కేసును కింది కోర్టులోనే తేల్చుకోవాలని ఈటలకు హైకోర్టు సూచన
- ఈటల దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం



# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

## తెలంగానలోనూ తూతూత మంత్రంగా సర్వే

## ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే1తెలంగాణ వీణ**

బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు.

# భూభారతిపై విస్తృత అవగాహన

## పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

**హైదరాబాద్,మే1తెలంగాణ వీణ**

భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



# పాలమూరు జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ వేగవంతంగా పూర్తి చేస్తాం

- పీఆర్‌ఎల్‌ఐలోని నాల్గు రిజర్వాయర్లలో 50టీ ఎంసీ ల నీళ్ళు నింపడానికి లక్ష్యం పెట్టుకున్నాం
- ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అన్ని పంపింగ్ స్టేషన్లో పనుల పూర్తి కి రూ, 262 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించాం
- కేఎల్ఐ ప్రాజెక్టు లో 2 మోటార్ల రిపేర్ చేసి వినియోగంలోకి తెస్తాం
రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- మంత్రి జూపల్లి, ఎంపీ మలు రవి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో కలిసి ప్రాజెక్టుల సందర్శన



02 లో

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఏ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి అర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్ధంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

మొదటిపేజీ తరువాయి

# పాలమూరు జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ వేగవంతంగా పూర్తి చేస్తాం

- పీఆర్ఎల్ఐలోని నాల్గు రిజర్వాయర్లలో 50టీ ఎంసీ ల నీళ్ళు నింపడానికి లక్ష్యం పెట్టుకున్నాం
- ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అన్ని పంపింగ్ స్టేషన్లో పనుల పూర్తి కి రూ, 262 కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించాం
- కేఎల్ఐ ప్రాజెక్టు లో 2 మోటార్ల రిపేర్ చేసి వినియోగంలోకి తెస్తాం

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

- మంత్రి జూపల్లి, ఎంపీ మలు రవి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో కలిసి ప్రాజెక్టుల సందర్శన

**నాగర్ కర్నూల్,మే 01, తెలంగాణవీణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా చేయడానికి, ఉన్న సమస్యలను పరిష్కరించి అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్టులను సందర్శిస్తున్నట్లు పర్యటిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్ ఏదుల వట్టెం కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని అందుకు ఏ ఏ పనులు చేయాలో సమీక్షలో చర్చిస్తామని మంత్రి తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో పంప్ హౌస్ నార్లాపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 3 ఓపెన్ కెనాల్ పనులతో పాటు ఎంజి కే ఎల్ ఐ మొదటి లిఫ్టులోని పంప్ హౌస్ స్విచ్ యార్డ్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ పనులను పరిశీలించేందుకు కోసం హైదరాబాదు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో నార్లాపూర్ రిజర్వాయర్ కు చేరుకున్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంట రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఉన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల పనులను ప్రగతిని ప్రొజెక్టర్ ద్వారా మంత్రులకు ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతానికి పోతే దురదృష్టకరం ఎం జి కే ఎల్ ఐ నెట్టంపాడు బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టుల పనులు చాలా అడ్వాన్స్ స్టేజిలో ఉండి కూడా గత ప్రభుత్వంలో పదేళ్లపాటు పూర్తికాలేదని విచార వ్యక్తం చేశారు. గతంలో నుంచి కూడా ఈ నాలుగు ప్రయాణం ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100% పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు ఏమేం చర్యలు చేపట్టాలో సమీక్ష సమావేశం లో చర్చించనున్నట్లు మంత్రి చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనీ ప్రాజెక్టుల పనులను పకడ్బందీగా ప్రణాళికబద్ధంగా వేగవంతం పూర్తిచేసి రైతులకు వినియోగం లోకి తీసుకురానున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు చెప్పిన విధంగా ఎం జి కే ఎల్ ఐ ప్రాజెక్టు మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని ప్రాజెక్టుల్లో ఎక్కడెక్కడ భూ సేకరణ వారండార్ ప్యాకేజీలను లిస్ట్ అవుట్ చేసుకుని దానికి ఏ విధంగా బడ్జెట్ కేటాయించి విడుదల చేసుకోవాలో తమ ప్రాజెక్టుల పర్యటన దోహదపడుతుందని మంత్రి అన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి నెలాఖరికి ఏ విధంగా ముందుకు పోవాలో ప్రాణాలికను రూపొందించుకొని ముందుకెళ్తామని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు మండలం తీగలపల్లి వద్ద (ఎదుల) రెండో లిఫ్ట్ లో పంపింగ్ స్టేషన్, పంప్ హౌస్ సొరంగం కాల్వల పనులను పరిశీలించారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. వీరి వెంట నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఇంజనీర్ పెంటారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్, డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎస్పి శ్రీనివాస్ యాదవ్, ఈఎస్సీ అనిల్ కుమార్ ఎస్సీ సత్యనారాయణ, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు. అయితే నాలాపూర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ వద్ద మంత్రులు ఉత్తమకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, చిన్నారెడ్డిలకు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు.







# మీడియా మిత్రులు అందరూ సమిష్టిగా ఉండాలి

- ప్రజాస్వామ్యనికి నాలుగో స్తంభం మీడియా...
- పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి...
- ప్రజల సమస్యలను పాలకులకు ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలి
- పత్రికలు ఏ పార్టీకి అనుబంధంగా ఉండకుండా నిష్పాక్ష పాతంగా వార్తలు రాయాలి

**మంథని, (తెలంగాణవీణ) 1, మే :**




మీడియా మిత్రులు అందరూ సమిష్టితో ఉండి ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా పని చేయాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కార్మికులకు కర్షలకు అందరికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పడడం చాలా సంతోషకరమని సభ్యులందరికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మంథని ప్రాంతానికి మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకరావాలని మంత్రి కోరారు.డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంచి ఆలోచన దృక్పధంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మంచి కార్యక్రమాలు కూడా చేపట్టాలని కోరారు.ప్రజాస్వామ్యనికి నాలుగో స్తంభం మీడియా అని అన్నారు.ఆనాడు మంత్రి గా ఉన్న సమయంలో అప్పుడు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులకు వారి సంక్షేమం కొరకు స్థలాలను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో పాత్రికేయ రంగంలోకి కొత్తగా పాత్రికేయులు రావడం జరిగింది.వారి సంక్షేమం కొరకు ఆలోచన చేయాల్సిన బాధ్యత తనపై ఉందని వారి సంక్షేమానికి కూడా తప్పకుండా కృషి చేస్తానన్నారు.మీడియా ప్రపంచ వ్యాప్తంగా అతి శక్తి వంతమైందని ప్రజల సమస్యలను ప్రభుత్వనికి పాలకుల దృష్టి తీసుకరావాలన్నారు.పత్రికలు ఏ యొక్క పార్టీకి అనుబంధంగా ఉండకుండా నిష్పాక్ష పాతంగా వార్తలు రాయాలని కోరారు.పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు.అనంతరం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.కరీంనగర్ లోని పార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సుమారు 300 మందికి పైగా గుండెకు సంబంధించి ఈకో ఈసీజీ రక్త మధుమేహ పరీక్షలు నిర్వహించారు.అలాగే సహాయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆప్తమాలజిస్ట్ బుద్ధార్తి సతీష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, విజయానం%ు% ..సహాయ కార్యదర్శి లు మధుర బోయిన కిషన్ యాదవ్,మాటేటి కుమార్ కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్,సలహాదరు నాగేల్లి రాజబాబు, మండల కన్వీనర్ సిలివేరీ మహేందర్, ఆర్గనైజింగ్ సేకరేట్రి తాటి వాసు గౌడ్, కమిటీ సభ్యులు గువ్వల రమేష్, ఆధ్యాత్మిక సాంస్కృతిక చైర్మన్. వైస్ చైర్మన్ మహావాది సతీష్ కుమార్, రామడుగు శ్రీనివాస్. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పిఎస్ అశోక ..ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

బీజేపీ నాయకుడు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన ఒక క్రిమినల్ కేసును రద్దు చేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది.ఘట్‌కేసర్ మండలం కొర్రెముల ప్రాంతంలోని శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్‌కు చెందిన ఒక సెక్యూరిటీ గార్డుపై ఈటల రాజేందర్ చేయి చేసుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఘటనకు సంబంధించి బాధితుడైన సెక్యూరిటీ గార్డు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోచారం ఐటీ కారిడార్ పోలీసులు గతంలో ఈటలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థిస్తూ ఈటల రాజేందర్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, వాటి ఆధారంగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అందువల్ల, ప్రస్తుత దశలో కేసును కొట్టివేయడం సముచితం కాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్పించిన వాదనలతో ఏకీభవించింది. ఈటల రాజేందర్‌పై నమోదైన కేసును కొట్టివేయడానికి నిరాకరిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను సంబంధిత దిగువ కోర్టులోనే ఎదుర్కోవాలని ఈటల రాజేందర్‌కు సూచిస్తూ, ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## రా కదలిరా ఓ కార్మిక సోదరుడా!

అనుక్షణం శ్రమిస్తూ
పరిశ్రమిస్తూజి
కుటుంబ వృక్షానికి ఆధారమై
రుధిర దారల్ని ధారపోస్తూ
ఏమి ఆశించకుండా
పిడికిలి బిగించి శ్రమించే
జీవుల
చైతన్యమే కార్మిక దినోత్సవం
రేపటి ఆశల అంకురాల కోసం
స్వేదం చిందిస్తూ
కర్మ కారుణ్యంలో
శ్రమ కొలిమిలో
రగులుతున్న బడుగు జీవి
 కార్మికుడే సుమా!
చిరునవ్వుల ఆశల్ని పెట్టుబడిగా పెట్టీ
ఆశయ సాధన లో వెనుక వరసలో
కార్మిక శక్తి నిలవడం శోచనీయం
పెత్తనం దారుల చేతుల్లో
కార్మిక నిప్పు రవ్వలు
నలిగి పోతున్నాయి
స్వాతంత్ర్యం వచ్చి
 దశాబ్దాలు గడిచినా
కార్మిక వ్యవస్థ ఇంకా
పెత్తనం దారుల చేతుల్లో
రోజు రోజుకు నలిగి పోతూ
తమ బతుకుల్ని ఫణంగా పెట్టీ
గనుల్లో రక్త మాంసాల్ని ఓడినా
శ్రమజీవుల ఆకాంక్షలు
అడవికాచిన వెన్నెలే
చెయ్యి చెయ్యి కలిపి చైతన్య
 శక్తిని రగిలించిన
ఓ కార్మిక సోదరుడా
ఇకనైనా బానిస బంధాల
 నుంచి విముక్తి పొంది
నవ చైతన్య శక్తిని
శ్రమైక జీవన సౌందర్యాన్ని
సృష్టిదాం రా కదిలి రా .....
ఓ కార్మిక సోదరుడా కదలిరా!!

**తులసి వెంకట రమణా చార్యులు**

# ఆపరేషన్ కగారును ఎత్తివేసి...

## ఆదివాసుల జీవించే హక్కును పరిరక్షించాలి - ఐ.ఎఫ్.టి.యు

**తెలంగాణవీణ, హైదరాబాద్**




మే-1 నుండి 30 వరకు మధ్య భారతంలో జరుగుతున్న మారణహోమ నివాణకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, ఎర్రజెండాలు ఏగురవేయాలని ఇఫ్టూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలాజీనగర్, కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మేడే అరుణ పథాకాన్ని పిఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ కమిటీ మహ్మద్ పాషామియా సంయుక్తంగా కలిసి ఆవిష్కరించారు. ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, పిఓడబ్ల్యూ పెర్క సునీత, ముస్లిం కమిటీ టి.కాలేషా, టివిఐవి మబ్బుబాలు, రవీందర్, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా మహ్మద్ రషీద్ ద్రావిడ తదితరులు ప్రసంగిస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చిన చట్టాన్ని రద్దు, కనీస వేతనం 28 వేలు, స్త్రీ-పురుషులకు సమాన పనికి సమాన వేతనం లాంటి తదితర డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని కోరారు. తిండికి, బట్టకు, గుడ్డకు నోచుకోని నిరుపేద సామాన్య ప్రజానీకం మేడే కార్మికవర్గం అందించిన పోరాట స్పూర్తితో వర్గపోరాటాల ద్వారానే ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయాన్ని గ్రహించి, కార్మిక, కర్షక, విద్యార్థి, మేదావులతో కలిసి సంఘటితంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. శోహేల్, సైయద్, గౌస్, సత్తార్, కైసర్, చంద్రమ్మ, స్వరూప పాల్గొన్న వారిలో ఉన్నారు.

# సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కు వినితి ...

**తెలంగాణవీణ, కుషాయిగూడ**

కుషాయిగూడ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కుషాయిగూడ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కుషాయిగూడలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించిన తరువాత అక్కడి రోడ్లు అన్ని అస్త వ్యస్తం గా మారాయానీ, దీంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఇక్కడి కాలనీల్లో కొత్తగా సీసీ రోడ్లను ఏర్పాటు చేయానీ, నూతన డ్రైనేజ్ లైన్ లు కొన్ని కాలనీల్లో వేయించవలస్సిందా కోరారు. కరెంట్ పోల్స్, విద్యుద్ దీపాలు, పలు బోర్ల రిపేర్ల గురుంచి చర్చించి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, చల్లా వెంకటేష్, చిదం బాలనర్సింహా వంశరాజ్, రాంగిరివార్ నర్సింగ్ రావు, సారా శ్రీధర్ ముదిరాజ్, బన్నాపురం భాస్కర్, రాజు ముదిరాజ్, క్రాంతి, మణి కిరణ్, లావణం శ్రీనివాస్, కృత దినేష్, అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిది పేదల పాలిట వరం

### - మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

**తెలంగాణవీణ, జవహార్ నగర్**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకం ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని జంగిలి రవి కుటుంబ సభ్యులకు రూ. 60వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, నాయకం భాస్కర్, కె యాదగిరి, బుజ్జి, వినీత్, అజిత్ లు పాల్గొన్నారు.



# మేడే ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి...

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి :**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను మల్కాజిగిని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గజ్జల నగేష్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములన్నారు. అన్ని రంగాలలో కార్మికులకు సముచిత గౌరవం లభించాలని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఫలాలను వారికి అందించాలని సూచించారు కార్యక్రమం లో టి ఆర్ ఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి -విఎస్. బోస్, సీపీఐ

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
-కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- ఘనంగా 139 మేడే కార్మిక దినోత్సవం

**తెలంగాణవీణ, కాప్రా**



అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ పిలుపునిచ్చారు. 139 మేడే కార్మిక దినోత్సవాన్ని ఏఐటీయూసీ, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ జనప్రియ బస్టాండ్ భాగ్యనగర్ డీసీఎం డ్రైవర్స్ మరియు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను బోస్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 19వ శతాబ్దంలో కార్మికుల 12 నుంచి 18 గంటల పని విధానం వల్ల పెట్టుబడిదారి వర్గాలు శ్రామిక వర్గాన్ని అధిక దోపిడీ చేశాయని,ఆ దోపిడిని ఎదుర్కోవడానికి 1886 మే 1 నుంచి నాలుగు రోజులపాటు అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కై జరిగిన పోరాటాలు, ప్రాణ త్యాగాలను అర్పించి కార్మికులు తమ హక్కులను సాధించుకోగలిగారు దాన్ని స్పూర్తిగా తీసుకొని ప్రపంచవ్యాప్తంగా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని తీసేసి మళ్లీ 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చే విధంగా నల్ల కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని, భారతదేశంలో కార్మికుల శ్రామిక వర్గ హక్కుల కోసం ఏర్పడిన మొట్టమొదటి ట్రేడ్ యూనియన్ ఎఐటియూసీ అని, కార్మికులు ఏఐటీయూసీ జెండా అందుకొని తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ ఐక్యతకు హామీ నిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్ఛిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్పొరేట్లు ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడిగంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను రైల్వే, విమానయానం, పోర్టు , ఎల్ఐసి,బిఎస్ఎన్ఎల్ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుటిల నీచ ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు.కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందిస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మించి కాలయాపన చేయడం తగదన్నారు.అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ తో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ.దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, రాఘవేంద్రరావు,.. ఏఐటీయూసీ సీనియర్ నేతలు శ్రీనివాస్,సుధాకర్,నర్సింహా రావు...ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్ , ఏఐఎస్ఎఫ్ నేతలు , మహేష్, అజీమ్, ఇంతియాజ్, కిరణ్...భాగ్యనగర్ డీసీఎం డ్రైవర్స్ మరియు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహిన్, కార్యదర్శి శ్రీశైలం, రామచంద్ర, డేవిడ్ లు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా మేడే సంబరాలు

**తెలంగాణ వీణ /చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ దగ్గర పారిశుధ్య కార్మికుల అధ్యక్షులు తలారి లింగం చేతిలో మీదుగా మేడే జెండా ఆవిష్కరణ జరిగినది. తను మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి ఈ ప్రభుత్వం వేతనాలు ఇవ్వడం లేదు వేతనాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము మరియు ఏ సఫాయి కార్మికుడైన పారిశుధ్య పనిచేస్తు చనిపోతే గెటర్ హైదరాబాద్ లో 25 లక్షలు ఎలాగైతే చేసినారో గ్రామపంచాయతీ లో కూడా 25 లక్షల బీమా ఇవ్వాలని కోరుతున్నాము. మరియు ఈఎస్ఐ పిఎఫ్ కొన్ని గ్రామపంచాయతీలో చెల్లించడం లేదు . ఆ ఈఎస్ఐ పీఎఫ్ కూడా చెల్లించాలని కోరుతున్నాము. మా గ్రామపంచాయతీ వేతనాల గురించి అధికారులు ఇన్చార్జి మంత్రి గానీ మన ముఖ్యమంత్రి గానీ పట్టించుకోని గ్రామపంచాయతీ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. కొన్ని కంపెనీల్లో 12 గంటల డ్యూటీ చేయిస్తున్నారు.కార్మికులకు మాత్రం ఎన్ని గంటలు డ్యూటీ మాత్రమే ఉంటుంది గనక కలెక్టర్ గారు స్పందించి కంపెనీలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు, చిట్టపోయిన శ్రీనివాస్ గడ్డమీది సత్యనారాయణ దాలే రాములు కన్నె లలిత ఎర్ర సాయమ్మ పొట్టి వెంకటి అంతు నవీన్ జ్యోతి సిరిగోజి సువర్ణ సింధు కృష్ణ వెంకటి నవీన్ నందు లక్ష్మి పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు



# ఘనంగా మే డే సంబరాలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 1 :**

మేడ్చల్ జిల్లా లో కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తుంకుంట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఆల్వాల్, శామీర్ పేట్, మూడుచింతలపల్లి మండలాల్లో కార్మిక సంఘాల నేతలు ఎర్రజెండలను ఎగరవేశారు. కార్మికుల హక్కుల సాధనకై కార్మిక సంఘాలు ముందుండి పనిచేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు కోరారు.



# 139వ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన... ( డీజే కె.వి) దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు, బొజ్జ రమేష్

**తెలంగాణ వీణ హైదరాబాద్ ....**

దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. 1886 మే 1 అధిక పని గంటలకు వ్యతిరేకంగా విరోచితంగా 8గంటల పనిదినాన్ని కార్మికులు సాధించుకున్న దినం మేడే అని (%ణజీఖు%)రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ పేర్కొన్నారు... చిన్న సన్నకారు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నా ప్రతి కార్మికునికి సంక్షేమ బోర్డు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత జీవిత భద్రత 25లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించి... కనీస వేతనాలు అమలుపరచి పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కులు కల్పించి %జూ×ాఖీ% సౌకర్యం కల్పించి కార్మికులకు ఉచిత వైద్యం కార్మికుల పిల్లలకు ఉచిత విద్యా తో పాటు వైద్యం కల్పించాలని అదే మాదిరిగా వారంలో ఒకరోజు సెలవు ప్రకటించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుచరిస్తున్న నిర్లక్ష్యం వీడి బాధ్యతగా వహించాలని నిరుపేదలైన శ్రమను కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని మరియు కార్మికుల హక్కుల కోసం కార్మికుల చట్టాల కోసం ఆనాడే మేడే సందర్భంగా తమ



విలువైన ప్రాణాలు త్యాగాలు చేసి అనేకమంది కార్మికులు రక్త తర్పానంలో తడిసి అమరులయ్యారన్నారు. వారి స్ఫూర్తితో కార్మిక క్షేమం సంక్షేమం అభివృద్ధి కొరకు పోరాటాల ఉధృతం చేయాలని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని వారాంతపు సెలవులు కాపాడుకోవాలని బొజ్జ రమేష్ అన్నారు... కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4లేబర్ కోడ్లు కార్పొరేట్ పెట్టుబడుదారుల పరిశ్రమల యజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని కనుక కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకువచ్చిన 4లేబర్కోడ్లు రద్దు చేయాలని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారి అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని నేడు పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది... మరి ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పల్ కాంసెన్సీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మజీద్, నాచారం 6వ డివిజన్ అధ్యక్షులు చేర్యాల బాలయ్య, సంజయ్, ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్,గంధం కళ్యాణ్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేటలో శ్రీ లక్ష్మీ దుర్గ భవాని భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

వార్త మిర్రర్ మే 1... ప్రపంచ కార్మిక దినోత్సవం, మే డే వేడుకలను తార్నాక డివిజన్లో గురువారం కార్మిక లోకం ఘనంగా జరుపుకున్నారు. కార్మికులంతా లాలాపేటలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్మికుల ఐఖ్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు లాలాపేటలోని లేబర్ అడ్డా వద్ద గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం, శ్రీ లక్ష్మీ దుర్గా భవాని భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే పతకాన్ని ఆవిష్కరించారు. . అసోసియేషన్ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో లాలాగూడ ఎస్సై గంగాధర్, బిజేపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘం నాయకులను శాలువాతో సన్మానించి మే డే శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో



అసోసియేషన్ ఉపాధ్యక్షులు విఠల్ సాగర్,ప్రధాన కార్యదర్శి వై మాలాద్రి,సంయుక్త కార్యదర్శి పెంటయ్య, కోశాధికారి పరమేష్, కార్మికులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం....

**తెలంగాణవీణ,**

మౌలాలీ బీ పదోతరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఇసీఐఎల్ రీజినల్ జోన్ ఏజీఎం కృష్ణ వెల్లడించారు. గురువారం డా. బి.ఎస్ రావు భవన్ లో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎస్ ఎస్ సి ఫలితాల్లో శ్రీ చైతన్య మెహదీపట్నం జోన్ , బోయినపల్లి శాఖకు చెందిన వి. రాజ శ్రీ స్టేట్ టాప్ మార్క్ 600కి 594 మార్కులు సాధించి తెలంగాణ గర్వపడేలా విజయకేతనం ఎగరవేసిందని తెలియజేశారు. మెహదీపట్నం జోన్ లో 1411 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 500 పైన మార్కులు 773 మంది విద్యార్థులు సాధించారన్నారు. సందర్భంగా ఆర్ఐ హరికృష్ణ , శ్రీరామ్ రెడ్డి , కోఆర్డినేటర్ జైపాల్ రెడ్డి , ప్రిన్సిపాల్స్, డీన్స్, ఇంచార్జులను ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విద్యార్థులకు, అభినందనలు తెలిపారు. తల్లిలాంటి శిక్షణ , తండ్రి లాంటి రక్షణ శ్రీ చైతన్య విద్యాసంస్థ లక్ష్యంగా విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తుందన్నారు.

**మౌలాలీ బి.ఎస్.రావు బ్రాంచి విద్యార్థుల ప్రభంజనం....**

శ్రీ చైతన్య మౌలాలీ బి.ఎస్ .రావు బ్రాంచి విద్యార్థులు పదిలో 93 మంది పరీక్షలకు హాజరు కాగా 500 మార్కులకు పైగా 60 మంది సాధించారనీ, అత్యధికంగా 585 మార్కులతో హాసిని, 584 దీపికారెడ్డి, 583 నిరుపమ, 681 రాగవి, 580 దివ్యహాసినిలు నిలిచారు. 570 కి పైగా 11 మంది, 550 పైన 29 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఉపాధ్యాయులు అందించిన విద్య వారికి ఇచ్చిన షెడ్యూల్స్ ఎంతగానో ఉపకరించాయనీ శ్రీచైతన్య యాజమన్యం





తెలిపింది. బ్రాంచి ప్రిన్సిపల్ మల్లిక సహకారంతో ఏజీఎం, కోఆర్డినేటర్స్, డీన్స్, ఉపాధ్యాయుల సహకారంతోనే విజయాలను సాధించామన్నారు. ఈ సందర్భంగా హెబ్బీకాలనీ నుంచి ఇసీఐఎల్ మీదుగా దమ్మాయిగూడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి విద్యార్థుల విజయాన్ని అందరితో పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# ప్రజల ఆరోగ్యం చూస్తున్న పారిశుద్ధ వైద్యుల పట్ల గౌరవం ఉండాలి... అడిషనల్ డీసీపీ వెంకటరమణ...

**తెలంగాణవీణ, కాప్రా**

తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధం నిర్వహిస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికుల పట్ల గౌరవంగా ఉండాలని మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ ఎం వెంకటరమణ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ఫాస్ట్ ప్రెసిడెంట్, విశ్వకర్మ ట్రస్ట్ కాప్రా చీఫ్ అడ్వైజర్ సభ్యులు, వి బి ఎస్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ వడ్లోజు జ్యోతిర్మయ చారి జన్మదినాన్ని పురస్కరించుకొని లైన్స్ క్లబ్ గ్రీన్ సిటీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు సుమారు 120 మందికి వేసవి టోపీలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజిలెన్స్ జెన్కో ప్రతాప్, కుషాయిగూడ ఎసిపి మహేష్ గౌడ్, లైన్స్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్, అధ్యక్షురాలు రమాదేవి, లైన్స్ సభ్యులు కలకొండ బిక్షపతి సాయి, ప్రొఫెసర్లు డాక్టర్ చంద్రయ్య డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న ,సాయిలు, రామాచారి, అంజి గౌడ్, మారోజు నరసింహ చారి మహంకాళి నరసింహ చారి, మోహన్రావు ,బోదాస్ రవి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ టి యు ఆధ్వర్యంలో మల్లాపూర్ లో ఘనంగా మే డే వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

జీహెచ్ఎంసి కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ లో మే డే వేడుకలను బీఆర్ టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆ ఆర్ టీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడే విశిష్టతను వివరించారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్టియూ కాప్రా అధ్యక్షుడు కుర్మన్న, హమాలీ శ్రీను, పెద్ది సుదర్శన్, ఎస్ఎఫ్ఐ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# డివిజన్ అభివృద్ధికి సహకరించండి కార్పొరేటర్ పుష్పానగేష్

**తెలంగాణ వీణ న్యూస్ రామచంద్రాపురం**

జిహెచ్ఎంసి కమిషనర్ గా పదవి బాధ్యతలు తీసుకున్న ఆర్ వీ కర్ణన్ న్ను గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పానగేష్ తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి పై చర్చించి సహకరించాలని కోరినట్లు ఆమె తెలిపారు



## రైతులను వెంటాడుతున్న వానగండం

### పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు

### భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో మామిడి, బొప్పాయికి నష్టం

**వరంగల్,మే1(తెలంగాణ వీణ):**

చెడగొట్టు వాన రైతులను వెంటాడుతోంది. ఇటీవల పలు జిల్లాలో కురుస్తున్న వడళ్ల వానకు రైతులు ఆగమాగం అవుతున్నారు. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మామడి పంటలు వానలకు దెబ్బతిన్నాయి. భూపాల్‌పల్లి జిల్లాలో పలు మండలాల్లో అకాల వర్షం మామిడి పంటను దెబ్బతీసింది. ఈదురుగాలుతో రాళ్లు పడడంతో చేతికొచ్చిన వడ్లు పొలంలోనే రాలిపోయాయి. చాలాచోట్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వరితో పాటు మక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లోని మామిడి కాయలు నేలరాలాయి. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. అయితే తమకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో పలుచోట్ల అకాల వర్ష్యాలతో బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. వర్ష్యాలకు పంట నేలకూలింది. దాదాపు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. కారేపల్లి మండలంలో ఇలా పంటలు దెబ్బతిన్నాయి.అలాగే పలు జిల్లాల్లో అక్కడక్కడా మరోమారు అకాల వర్షాలు అన్నదాతను అతలాకుతలం చేశాయి. ఇప్పటికే కురిసిన భారీ వడగళ్ల వాన రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మళ్లీ బుధవారం సాయంత్రం పలు జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు చాలా వడగళ్లు పడ్డాయి. పంటలు దెబ్బతినగా, కోసి ఆరబోసిన వడ్లు మరోసారి తడిశాయి. జిల్లాలోని ఆయా గ్రామాల్లో కోసి కొనుగోలు సెంటర్లు, రోడ్లపై ఆరబోసిన వడ్లు వరదల్లో కొట్టుకుపోయాయి.

## కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటిఆర్ మేడే శుభాకాంక్షలు

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది, మీ త్యాగం వెలకట్టలేనిది. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిలిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

**తిరుమల,మే1(తెలంగాణ వీణ):**

తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చింది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించింది. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

## మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

### వాహనం అదపుతప్పి బోల్తా..నలుగురు మృతి

**భోపాల్,మే1(తెలంగాణ వీణ):**

మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివపురి జిల్లా రిజోడా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుణ జిల్లాలోని మావాన్‌లో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి...తిరుగు ప్రయాణంలో భదౌరా పట్టణానికి సమీపంలోకి రాగానే రోడ్డుపై పశువులను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం భోపాల్ తరలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతులను గోవింద రఘువంశీ (28), సోనూ రఘువంశీ (35), వీరు కుశ్వాష్ (24), హితేశ్ బైరాగి (24)గా గుర్తించారు. వీరంతా రిజోడాకు చెందిన వారిగా మైనా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి గోపాల్ చౌబే తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- వెల్లడించారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా: ఒకరు మృతి

**ఆదిలాబాద్,మే1(తెలంగాణ వీణ):**

ఇచ్చోడ మండలం కోకస్‌మన్నూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. జాతీయ రహదారిపై ఆటోను ఢీకొట్టి ఆర్టిసి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. 20 మంది గాయపడ్డారు. పశువులను తప్పించబోయి ఆటోను ఢీకొని బస్సు బోల్తా పడింది. గాయపడిన వారిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో నాలుగు పశువులు కూడా మృత్యువాతపడ్డాయి.

## విద్యుత్ షాక్‌తో తల్లీకొడుకుల మృతి

**నాగర్ కర్నూలు,మే1(తెలంగాణ వీణ):**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం తుమ్మల సుగురు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుదాఘాతానికి గురై తల్లి, కొడుకు మృతి చెందారు. సుగురు గ్రామంలో పిండి గిర్ని పనిలో నిమగ్నమై ఉండగా కొడుకు శ్రీకాంత్ (15)కు విద్యుత్ షాక్ తో విలవిలాడుతుండగా తల్లి జయమ్మ (40) రక్షించడానికి ప్రయత్నించింది. ఇద్దరు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేథ్ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేథ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేథ్ తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.



# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

**న్యూఢిల్లీ,మే1(తెలంగాణ వీణ):**

ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందిం చాలని కూడా నిర్ణయించి నట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్ధవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరి చూసుకునే వీలుంటు-ంది. దీంతో పాటు- బూత్ స్థాయి అది కారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

### టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరఫున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు.టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు.

## రూ అఫ్జాపై రామ్‌దేవ్ వీడియో

### హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ,మే1(తెలంగాణ వీణ):**

రూఅఫ్జాపై రామ్‌దేవ్ కొత్త వీడియో విడుదల చేయడంపై ఢిల్లీ హైకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. అవమానకరమైన వ్యాఖ్యలతో రూఅఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించడం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ ప్రవర్తన ఆయన ఎవరి నియంత్రణలోనూ లేరని, తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారని ధృవీకరిస్తుందని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎటు-వంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు లేదా వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయని బన్సాల్ మండిపడ్డారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల ప్రారంభంలో పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేస్తూ.. రూఅఫ్జా నుండి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్డ్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాం÷-రతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

# బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

## పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,మే1(తెలంగాణ వీణ):**



వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిసైర్యాన్ని దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

## 2వేలు తగ్గిన బంగారం ధర

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్–టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా–చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు–పేర్కొంటు–న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు– తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు–గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.



# అప్పన్న సన్నిధిలో ప్రమాద ఘటన

## విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీ

**విశాఖపట్నం,మే1(తెలంగాణ వీణ):**

విశాఖ జిల్లా సింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ గురువారం ఇక్కడి ప్రమాద పరిస్థితులపై ఆరా తీసింది. మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షతన, ఈగల్ విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ, జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వర రావు సభ్యులుగా కమిషన్‌ను నియమించారు. గురువారం ప్రమాద ఘటనను మరోసారి పరిశీలించిన కమిటీ బృందం.. రీటైనింగ్ వాల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగిందని తేల్చింది. క్వాలిటీ నిర్మాణం కాకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు– కనిపించిందని పేర్కొంది. ఉత్సవాల కోసం నిర్మాణాన్ని తాత్కాలిక పూర్తి చేశారన్నారు. గోడ నిర్మాణాన్ని ఈ నెల 16వ తేదీన ప్రారంభించి.. 26 వరకు చేపట్టినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లతో పాటూ దేవాదాయ అధికారులను విచారించినట్లు– మున్సిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లా అధికారులతో కూడ మాట్లాడినట్లు చెప్పారు. పూర్తి వాస్తవాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు– తెలిపారు. అయితే టెంపుల్ మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తామని చెప్పారు. వైఫల్యాలు, లోపాలపై నెల రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. కాంట్రాక్టర్‌తో పాటు–అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు...? ఇందులో వాళ్ల ప్రమేయం ఏ మేరకు ఉందనే అంశాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చందనోత్సవంలో జరిగిన ప్రమాద ఘటనలో మొత్తం ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే.

# జిఎస్టీ వసూళ్లలో రికార్డు

## గతేడాదిని మించి వసూళ్లు

**న్యూఢిల్లీ,మే1(తెలంగాణ వీణ):**

జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ నెలలో రికార్డు సృష్టించాయి. గడిచిన నెలలో ప్రభుత్వానికి జీఎస్టీ వసూళ్లు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. మే 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జీఎస్టీ రూపంలో రూ.2.37 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు నెలలో అంటే మార్చిలో రూ.1.96 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గతేడాది ఏప్రిల్ నెలలో ప్రభుత్వం రూ.2.1 లక్షల కోట్లు– జీఎస్టీ కింద వసూలు చేసింది. వార్షిక వసూళ్ల స్పీడు 12.6 శాతంగా ఉండటం అంటే, 17 నెలల్లో ఇదే గరిష్టం. ఆర్థిక వ్యవస్థకు వినియోగం కూడా తోడవడంతో త్రైమాసిక వసూళ్లు 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ .5.75 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ లావాదేవీల నుంచి జీఎస్టీ ఆదాయం 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతి చేసుకున్న వస్తువుల ఆదాయం 20.8 శాతం పెరిగి రూ.46,913 కోట్లకు చేరింది.

# రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

## భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి

**న్యూఢిల్లీ,మే1(తెలంగాణ వీణ):**

భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

# దేశ వ్యాప్తంగా కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

## - రఘునాథ వెరబెల్లి

**దండేపల్లి // మే-1 (తెలంగాణ వీణ )**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జన గణన తోపాటు కుల గణన చేపట్టాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ గురువారం దండేపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలుపుతూ మోదీ చిత్రపటానికి బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి మరియు బీజేపీ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణనకు మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయం అని దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి అని తెలిపారు. గతంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు కుల గణన పై ఆలోచన చేసినప్పటికీ ముందుకు సాగలేదని అని అన్నారు. దేశంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరగాలని అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంలో వారు కూడా ఆర్థికంగా రాజకీయంగా బలపడడానికి ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ ప్రజల అభ్యున్నతికి తీసుకున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజలు అందరూ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం అని మరొకసారి నిరూపించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపతి రాజయ్య, మోటపలుకుల గురువయ్య, ఎంబడి సురేందర్, కింద నరేష్, పత్తిపాక సంతోష్, దంకా లక్ష్మణ్, బత్తుల శేఖర్, పిట్టల అశోక్, గడికొప్పుల సురేందర్, కర్ణాల కిషన్, గుండా రవీందర్, వనపర్తి రాకేష్, చీర్ల వెంకటేశ్వర్లు, గొల్ల మల్లేష్, గురువయ్య, నలిమెల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి

## - జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-01తెలంగాణ వీణ**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని, ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు కార్మిక చట్టాల గురించి వివరించారు. అనంతరం మేడే సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు,, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, న్యాయవాదులు వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ , మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు పాక మహేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు..



# శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాప్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాప్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాప్ ని డీఆర్ఐ అధికారులు పట్టు–కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు–కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# దూకుడు పెంచిన ఎసిబి

## ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు–ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

# లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు

## తమిళనాట రైతు బలవన్మరణం

**చెన్నై,మే1(తెలంగాణ వీణ):**

లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడులోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియంపాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు– వడివేలుని వేధించడం ప్రారంభించారు. బకాయి చెల్లించడానికి గడువు ఇవ్వడానికి కూడా నిరాకరించారు.దీంతో వేధింపులు భరించలేక వడివేలు పురుగుల మందు తాగి మరణించినట్లు– సమాచారం. రైతు మరణంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకున్నాయి. న్యాయం కోరుతూ రైతు మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత వజపాడి పోలీసులు ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌ని ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నారు. దీంతో రైతు మృతదేహాన్ని తీసుకునేందుకు కుటుంబీకులు అంగీకరించారు.

# రాహుల్ గాంధీ ముందుచూపున్ననేత

## కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది

## మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**



రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

## బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

**హైదరాబాద్,మే1(తెలంగాణ వీణ):**

రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు– మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.





# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు







# 2025 ఐపీఎల్‌లో పంజాబ్ ఆరో విజయం

2025 ఐపీఎల్?లో పంజాబ్ ఆరో విజయం నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్?లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 19. 4 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72 పరుగులు), ప్రభ్?సిమ్రమన్ సింగ్ (54 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో శశాంక్ సింగ్ (23) రాణించాడు. చెన్నై బౌలర్లలో పతీరణ, ఖలీల్ అహ్మద్ చెరో 2, నూర్ అహ్మద్, జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నాకు. సూపర్ ఇన్నింగ్స్?తో అదరగొట్టిన అయ్యర్?కుి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.కాగా, తాజా విజయంతో పంజాబ్ ప్లేఆఫ్స్?కు మరింత చేరువైంది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్?ల్లో ఆరో విజయంతో (1 ఫలితం తేలలేదు) టాప్ 2లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఎనిమిదో ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. కాగా, చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో చెన్నై జట్టు చెపాక్ మైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు గత మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ సమష్టి కృషి చేసింది. 19.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 23 పరుగులకే ఔటవగా.. ప్రభు సిమ్రాన్ సింగ్ అర్ధ శతకంతో అదరగొట్టాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసి 5 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ భారీ స్కోర్ చేసి మరోసారి తన విలువను చాటి చెప్పాడు. 41 బంతుల్లో 72 పరుగులు చేసి దుమ్మురేపాడు. 5 ఫోర్లు, 4 సిక్సర్లు బాది విలువైన ఇన్నింగ్స్ శ్రేయస్ ఆడాడు. నేహాల్ వదేరా (5) నిరాశపర్చగా.. శశాంక్ సింగ్ 23 పరుగులతో జట్టుకు కావాల్సిన గెలుపు రన్స్‌ను సాధించాడు. సూర్యాన్ష్ హెగ్డే ఒక పరుగుకే ఔటవగా.. జోష్ ఇంగ్లిస్, మార్కో జెన్సన్ కొన్ని పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు.అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌లో బౌలర్లు కూడా ఓటముల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లపై మొదట చేతులెత్తేసిన బౌలర్లు అనంతరం పట్టుసాధించినా కూడా చివరి వరకు కొనసాగించలేకపోయారు. ఖలీల్ అహ్మద్, మతీష పతిరణ రెండేసి వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. బౌలర్లకు తోడు క్యాచ్‌లు వదిలిపెట్టడం జట్టుకు పరాభవం పట్టింది. హ్యాట్రిక్ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల సంఖ్య 8కి చేరాయి. ఆడిన 10 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచి 8 మ్యాచ్‌లను ఓడిపోయి పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన ఎల్లో ఆర్మీ మిగతా రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే కొంత పరువు నిలబెట్టుకుంది. లేకపోతే అత్యంత ఫెయిల్యూర్ జట్టుగా ముద్ర వేసుకుంటుంది. నిలకడగా ఆడుతూ ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంటున్న పంజాబ్ కింగ్స్ మరో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సొంతం చేసుకోగా.. ఐదు ఓటములను చవిచూసింది. పంజాబ్ ప్రదర్శన ఇదే స్థాయిలో కొనసాగితే సీజన్‌లో ముందడుగు వేసే అవకాశం ఉంది.

# అద్భుత క్యాచ్ పట్టిన దుష్మంత చమీరా

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమై దాదాపు 40 రోజులు దాటింది. ఇప్పటివరకు ఎన్నో క్యాచ్ లను మనం చూసి ఉంటాం. కానీ, మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నమోదైన ఒక క్యాచ్ ఈ టోర్నీకి హైలెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ ప్లేయర్ దుష్మంత చమీరా ఈ క్యాచ్ ను తీసుకుని ఒక్కసారిగా క్రికెట్ అభిమానులను పులకరింప చేశాడు. కోల్ కతా ఇన్నింగ్స్ 20వ ఓవర్లో ఈ వింత నమోదైంది. ఆ ఓవర్ ను మిషెల్ స్టార్క్ వేయగా, నాలుగో బంతిని కేకేఆర్ ప్లేయర్ అనుకుల్ రాయ్ బౌండరీ వైపు తరలించాడు . అంతా ఆ బంతిని చూసి సిక్సరో, ఫోరో అనుకున్నారు. అయితే బౌండరీ వద్ద కాపుకాసిన చమీరా మెరుపు వేగంతో కదిలి, గాల్లో ఉండగానే పక్షిలాగా అందుకున్నాడు. దీంతో మ్యాచ్ చూస్తున్న ప్రేక్షకులకే కాదు, ఆటగాళ్లు కూడా ఒక్క నిమిషం అలా షాకై చూస్తూ ఉండి పోయారు. తాజాగా ఈ క్యాచ్ ఇప్పటివరకు నమోదైన క్యాచ్ ల్లో అత్యుత్తమమైనదని నెటిజన్లు సోషల్ మీడియాలో చర్చ చేస్తున్నారు.  ఇక కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ లో కేకేఆర్ జూలు విదిల్చింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ఇప్పటివరకు స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేదు. ఓవరాల్ గా 9 మ్యాచ్ లు ఆడి, 5 పరాజయాలు, మూడు విజయాలతో పట్టికలో దిగువనే ఉంది. ఇక  ఈ మ్యాచ్ లో 14 పరుగులతో విజయం సాధించి, నాలుగో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. అలాగే నాకౌట్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అన్ని రంగాల్లో రాణించి ఢిల్లీపై అద్భుత విజయం సాధించింది. ఒక దశలో ఓటమి ఖాయమనుకున్న తరుణంలో వరుస వికెట్లు తీసి, గేమ్ పై పట్టు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ దిగిన కోల్కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశి (32 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు.బౌలర్లలో మిషెల్ స్టార్ట్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. ఓపెనర్ బ్యాటర్ ఫాఫ్ డు ప్లెసెస్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 62, 7 ఫోర్లు,2 సిక్సర్లు) తో రాణించాడు. బౌలర్లలో నరైన్ కి మూడు వికెట్లు తీసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ ఏడో స్థానంలో తన స్థానాన్ని మరింతగా పటిష్టం చేసుకుంది.




# అద్భుత క్యాచ్ పట్టిన దుష్మంత చమీరా

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమై దాదాపు 40 రోజులు దాటింది. ఇప్పటివరకు ఎన్నో క్యాచ్ లను మనం చూసి ఉంటాం. కానీ, మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నమోదైన ఒక క్యాచ్ ఈ టోర్నీకి హైలెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ ప్లేయర్ దుష్మంత చమీరా ఈ క్యాచ్ ను తీసుకుని ఒక్కసారిగా క్రికెట్ అభిమానులను పులకరింప చేశాడు. కోల్ కతా ఇన్నింగ్స్ 20వ ఓవర్లో ఈ వింత నమోదైంది. ఆ ఓవర్ ను మిషెల్ స్టార్క్ వేయగా, నాలుగో బంతిని కేకేఆర్ ప్లేయర్ అనుకుల్ రాయ్ బౌండరీ వైపు తరలించాడు . అంతా ఆ బంతిని చూసి సిక్సరో, ఫోరో అనుకున్నారు. అయితే బౌండరీ వద్ద కాపుకాసిన చమీరా మెరుపు వేగంతో కదిలి, గాల్లో ఉండగానే పక్షిలాగా అందుకున్నాడు. దీంతో మ్యాచ్ చూస్తున్న ప్రేక్షకులకే కాదు, ఆటగాళ్లు కూడా ఒక్క నిమిషం అలా షాకై చూస్తూ ఉండి పోయారు. తాజాగా ఈ క్యాచ్ ఇప్పటివరకు నమోదైన క్యాచ్ ల్లో అత్యుత్తమమైనదని నెటిజన్లు సోషల్ మీడియాలో చర్చ చేస్తున్నారు.  ఇక కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ లో కేకేఆర్ జూలు విదిల్చింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ఇప్పటివరకు స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేదు. ఓవరాల్ గా 9 మ్యాచ్ లు ఆడి, 5 పరాజయాలు, మూడు విజయాలతో పట్టికలో దిగువనే ఉంది. ఇక  ఈ మ్యాచ్ లో 14 పరుగులతో విజయం సాధించి, నాలుగో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. అలాగే నాకౌట్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అన్ని రంగాల్లో రాణించి ఢిల్లీపై అద్భుత విజయం సాధించింది. ఒక దశలో ఓటమి ఖాయమనుకున్న తరుణంలో వరుస వికెట్లు తీసి, గేమ్ పై పట్టు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ దిగిన కోల్కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశి (32 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు.బౌలర్లలో మిషెల్ స్టార్ట్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. ఓపెనర్ బ్యాటర్







ఫాఫ్ డు ప్లెసెస్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 62, 7 ఫోర్లు,2 సిక్సర్లు) తో రాణించాడు. బౌలర్లలో న
విజయంతో కేకేఆర్ ఏడో స్థానంలో తన స్థానాన్ని మరింతగా పటిష్టం చేసుకుంది.


# 'హ్యాట్రిక్'తో చరిత్ర సృష్టించిన చాహల్

పంజాబ్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అరుదైన ఘనత సాధించాడు. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో చాహల్ హ్యాట్రిక్ వికెట్లతో అదరగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన చెన్నైను చాహల్ తిప్పేశాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సీఎస్కేను వరుస వికెట్లతో దెబ్బకొట్టాడు. ఈ క్రమంలోనే చాహల్ హ్యాట్రిక్ సాధించాడు. 19వ ఓవర్ బౌలింగ్?కు దిగిన చాహల్ చెన్నైను తీవ్రంగా దెబ్బకొట్టాడు. ఈ ఓవర్లో తొలి బంతికి సిక్స్? కొట్టి జోరుమీదున్న ధోనీని రెండో బాల్?కు క్యాచౌట్? చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన దీపక్ హుడా తాను ఎదుర్కొన్న తొలి బంతికి రెండు పరుగులు తీశాడు. ఇక ఓవర్?లో నాలుగో బంతికి హుడాను చాహల్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వరుసగా అన్షుల్ కంబోజ్?ను క్లీన్? బౌల్డ్ చేసిన చాహల్, నూర్ అహ్మద్?ను క్యాచౌట్?గా ఔట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే చెన్నైపై హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్?గా చాహల్ రికార్డు సృష్టించాడు. కాగా, ఐపీఎల్? కెరీర్?లో చాహల్?కు ఇది రెండో హ్యాట్రిక్ కావడం విశేషం. 2022లో తొలిసారి హ్యాట్రిక్ తీసిన చాహల్ తాజాగా రెండోది నమోదు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సులు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు.

# చహల్ సంపాదన చూసి అవాక్కవాల్సిందే



భారత క్రికెట్ టీములో అనేక మంది ఆటగాళ్లు తమ ప్రతిభతో దరగొడుతున్నా..అందులో ముఖ్యంగా యుజ్వేంద్ర చహల్ బౌలింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. చహల్ గత కొన్ని సీజన్లలో తన బౌలింగ్ తో ఐపీఎల్ లో కీలక పాత్ పోషించారు. చాహల్ ఆటలోనే కాదు..తాను ప్రశాంత  స్వభావం కలిగిన వ్యక్తి. చాలా సరదాగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్లోనే కూడా ఐపీఎల్ లోనూ తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం చాహల్  2025లో హ్యాట్రిక్ సాధించి వార్తల్లో నిలిచాడు. అయితే, యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను అధికారిగా  భారత ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాడన్న సంగతి చాలా మందికి తెలుసు. యుజ్వేంద్ర చాహల్ ఎంత సంపాదిస్తున్నారో తెలుసుకుందాం. యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. బీసీసీ, %ఖూా% తో పాటు ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ గా మంచి జీతం అందుకుంటున్నాడు. పలు నివేదికల ప్రకారం...చాహల్ ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ నుండి రూ.44,900 నుండి రూ. 1,42,400 వరకు జీతం తీసుకుంటున్నాడు. అయితే, ఈ జీతం గురించి అధికారిక సమాచారం లేదు. అంతేకాదు ఐపీఎల్ 2025 సీజన్‌లో కోట్లలో సంపాదించాడు . చాహెల్ మ్యాచ్ ప్రాతిపదికన డబ్బు తీసుకుంటున్నాడు. గతంలో చెస్ ఆడేవాడు..  జూనియర్ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన యుజ్వేంద్ర చాహల్, 2011లో హర్యానా తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. అదే సంవత్సరం, ముంబై ఇండియన్స్ అతనిని తమ %ఖూా% జట్టులో చేర్చుకుంది. క్రికెట్‌లోనే కాదు, యుజ్వేంద్ర చాహల్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుండి కూడా బాగా సంపాదిస్తాడు.  చాహల్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ముంబై ఇండియన్స్ తో ప్రారంభించాడు. ఆపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తన పేరును నిలబెట్టుకుని..తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు. పంజాబ్ తరపున అతని చేరిక జట్టుకు బౌలింగ్ విభాగంలో మరింత ప్రాముఖ్యతను పెంచుతుంది. ౦

# ముంబయి ఇండియన్స్‌కు షాక్

## గాయం కారణంగా

## విఘ్నేష్ పుతుర్ జట్టుకు దూరం

2025 ఐపీఎల్?లో వరుస ప్రదర్శనతో దూసుకుపోతున్న ముంబయి ఇండియన్స్?కు షాక్ తగిలింది. జట్టు యంగ్?స్టర్ విఘ్నేష్ పుతుర్ గాయం కారణంగా దురం అయ్యాడు. ఈ సీజన్?లో ఆడిన తొలి మ్యాచ్?లోనే అదిరే ప్రదర్శనతో పుతుర్ అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నాడు. అయితే గాయం కారణంగా పుతుర్ మిగతా మ్యాచ్?లకు దూరం కానున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయి మేనేజ్?మెంట్ పుతుర్?కు రిప్లైస్?మెంట్ ప్రకటించింది.పుతుర్ స్థానాన్ని 31ఏళ్ల స్పిన్నర్ రఘు శర్మ భర్తీ చేయనున్నాడు. ఈ విషయాన్ని ముంబయి అధికారికంగా ప్రకటించింది. రఘు బేస్?ప్రైజ్ రూ.30 లక్షలకు ముంబయి జట్టుతో చేరాడు. పంజాబ్?కు చెందిన రఘు శర్మ ఫస్ట్? క్లాస్?లో మంచి గణాంకాలు నమోదు చేశాడు. 11 మ్యాచ్?ల్లోనే 57 వికెట్లతో అదిరే ప్రదర్శన చేశాడు. ? కాగా, పుతుర్ చెన్నైతో మ్యాచ్?లో రోహిత్ శర్మ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా విఘ్నేశ్ వచ్చాడు. వచ్చి రాగానే జోరు మీదున్న రుతురాజ్ గైక్వాడ్ వికెట్?ను పడగొట్టి ముంబయికి మంచి బ్రేక్ ఇచ్చాడు.

# హిట్-3లో నాని నట విశ్వరూపం

## చీకటి కోణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం




తెలుగు ప్రేక్షకులకు ఫ్రాంఛైజీ రుచిని 'హిట్' సినిమాలు బలంగా చూపించాయి. నాని కీలక పాత్రలో 'హిట్: ది థర్డ్ కేస్'తో మూడో చిత్రం విడుదలయ్యింది. ప్రచార చిత్రాలు, ఫ్రాంఛైజీపై ఉన్న నమ్మకం ఈ సినిమాపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. దర్శకుడు శైలేష్ కొలను మూడో సినిమాతో ఎలాంటి ప్రభావం చూపించాడు. క్రూరత్వం నింపుకొన్న అర్జున్ సర్కార్ అనే పోలీస్ పాత్రలో నాని నటన ఎలా ఉందన్నదే సినిమా కథ. అర్జున్ సర్కార్ (నాని) ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి వెలుగులోకి వస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ తెలుసుకుంటాడు. దాన్ని ఛేదించేందుకు బిహార్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తాడు. ఆ కేస్ కొలిక్కి వచ్చేలోపు అర్జున్ విశాఖకి బదిలీ అవుతాడు. అక్కడికి వచ్చాక కూడా ఈ కేస్‌ని ఛేదించేందుకు ఏం చేశాడు? వరుసగా జరుగుతున్న ఈ హత్యల వెనుక దాగిన చీకటి కోణాలేమిటి?వాటిని చేయిస్తున్నది ఎవరు? ఆయనకీ మృదుల (శ్రీనిధి)కీ మధ్య ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై ఆవిష్కరించారు. ఫ్రాంఛైజీ వచ్చిన తొలి రెండు 'హిట్' సినిమాల్లో పరిశోధనాత్మక కోణమే ఎక్కువ. మూడో కేసుగా రాసుకున్న ఈ కథలో నేర పరిశోధనతో పాటు-, ఓ చీకటి ప్రపంచాన్నీ ఆవిష్కరించాడు దర్శకుడు. భయపెట్టే ఆ ప్రపంచంలోకి హీరో వెళ్లడం, తను అనుకున్న లక్ష్యాన్ని ఛేదించడం ఇందులో కీలకం. అయితే, ఆ చీకటి ప్రపంచాన్ని చూపించిన విధానంలోనే సమస్యలున్నాయి. నాని సినిమాలో అలాంటి ప్రపంచాన్ని చూడటం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. సమాజంలో హింసాత్మక ఆలోచనల్ని మరింతగా ప్రేరేపించినట్టుగా ఉండే ఈ చీకటి కోణం, రక్తం ఏరులై పారే సన్నివేశాలు సున్నిత మనస్తత్వమున్న ప్రేక్షకులకు మింగుడు పడవు. నిజంగా మన చుట్టూ ఉన్న మనుషులకి ఇలాంటి ఆలోచనలు వస్తే ఏమిటనే భయాన్ని పెంచుతుందీ చిత్రం. పలు హాలీవుడ్ చిత్రాల్ని గుర్తు చేసే ఈ కథ, నేపథ్యం... ఓ మంచి క్రైమ్ థ్రిల్లర్ అనుభూతినైతే పంచుతుంది. కథ, కథనాలు చాలావరకూ ఊహకు తగ్గట్టుగా సాగినా నాని నటన, ఆయన పోషించిన అర్జున్ సర్కార్ పాత్ర సినిమాని నిలబెడతాయి. సీటీకే ప్రపంచం ఒకటి ఉందని హీరో కనిపెట్టే సన్నివేశాలు సినిమాకి కీలకం. పద్మవ్యూహంలాంటి ఆ ప్రపంచంలోకి హీరో అడుగు పెట్టడం, అక్కడ చేసే పోరాటం ద్వితీయార్ధంలో కీలకం. ఓ గేమ్ తరహాలో సాగే యాక్షన్ ఘట్టాలు సినిమాకి హైలైట్. నాని తనలోని పతాక స్థాయి నటనను ఆవిష్కరించాడు. చాలాసార్లు నాని వన్ మ్యాన్ షో చేశాడు. అర్జున్ సర్కార్ పాత్రలో ఆయన ఒదిగిన తీరు, గాఢతతో కూడిన ఆయన నటన, పోరాట ఘట్టాలు ఈ సినిమాకి హైలైట్. కథానాయిక శ్రీనిధి శెట్టి పాత్రలోనూ బలం ఉంది. ప్రతినాయకుడిగా ప్రతీక్ బబ్బర్ నటన మెప్పించినా, విలనిజం హీరోకి సవాల్ విసిరేలా ఉండదు. సముద్రఖని, కోమలి ప్రసాద్ అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. పతాక సన్నివేశాల్లో పలువురు నటుల మెరుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ.



# సినిమాల కోసం ఆస్తులు అమ్ముకున్నాం

## మూవీ డిజిస్టర్‌పై రకుల్ భర్త జాకీ భగ్నాని ఆవేదన

టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో అవకాశాలు తగ్గాక బాలీవుడ్ చెక్కేసింది. అక్కడ ఆడపాదడపా సినిమాలు చేస్తూ తన స్నేహితుడు జాకీ భగ్నానిని వివాహం చేసుకుంది. పెళ్లయ్యాక కూడా వీరి రాత మారడం లేదు. రకుల్ నటిగా మంచి అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతుంది. అలానే రకుల్ ప్రీత్ సింగ్ భర్త అయిన జాకీ నిర్మాతగా రాణించలేకపోతున్నారు. ఆయన బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలలో 'బడే మియా ఛోటే మియా' అనే భారీ బడ్జెట్ చిత్రం నిర్మించారు. గత ఏడాది వేసవిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. అయితే ఈ మూవీ వైఫల్యంపై తాజాగా జాకీ స్పందించారు. ఈ చిత్రం వలన తాము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సినిమా కోసం ఆస్తులు సైతం తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని జాకీ స్పష్టం చేశారు. ఇది నాకు జీవితంలో ముఖ్యమైన గుణపాఠం నేర్పింది. ఒక ప్రాజెక్ట్‌ని భారీ స్థాయిలో నిర్మిస్తే సరిపోదని, మూవీ రిలీజ్ అయ్యాక అర్థమైంది. మా కథతో ప్రేక్షకులు ఎందుకు కనెక్ట్ కాలేకపోయారనే దానిపై ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ప్రేక్షకుల నిర్ణయం సరైనదే కావచ్చు, వారిని తప్పు పట్టకుండా దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు-జరగకుండా జాగ్రత్త పడాలి అని జాకీ అన్నారు. ఇక ఈ మూవీ కలెక్షన్స్ గురించి మాట్లాడిన ఆయన మేము పెట్టిన పెట్టు-బడిలో 50 శాతం తక్కువే వసూళ్లు వచ్చాయి. ఈ విషయాలు చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు కాని, లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో చిత్రం తీసాం.కాని అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయాం అని జాకీ భగ్నానీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్-టైనర్‌గా 'బడే మియా ఛోటే మియా' తెరకెక్కగా, ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్, మానుషి చిల్లర్, అలయ ఎఫ్, సోనాక్షి సిన్హా వంటి తారలు కీలక పాత్రలు పోషించారు.

# శ్రీవిష్ణు సింగిల్ మూవీ డైలాగ్‌ల వివాదం

## మంచువిష్ణుకు క్షమాపణలు చెప్పిన శ్రీవిష్ణు



టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు హ్యాట్రిక్ హిట్స్ తో దూసుకెళ్తున్నాడు. సినిమా సిన్మాలు తన మార్కెట్ పరిధి పెంచుతుంటూ తనకంటూ మినిమం గ్యారెంటీ మార్కెట్ ఉండేలా చేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటించిన లేటెస్ట్ సినిమా సింగిల్. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద సమర్పణలో డైరెక్టర్ కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హాట్ బ్యూటీ కేతికా శర్మ, లవ్ టుడే భామ ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేసవి కానుకగా మే 9న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. అందులో భాగంగా ఇటీవల ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ట్రైలర్ లో మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమాలోని శివయ్యా డైలాగ్ ను అలాగే మంచు కురిసి పోవడం వంటి కొన్ని డైలాగ్స్ ఇప్పుడు పలు వివాదాలకు కారణం అయ్యాయి. శ్రీ విష్ణు చెప్పిన ఈ డైలాగ్స్ కు కన్నప్ప టీమ్ నొచ్చుకోవడంతో వారికీ క్షమాపణలు చెప్తూ శ్రీ విష్ణు మాట్లాడుతూ మా సింగిల్' మూవీ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచింది. అయితే ట్రైలర్‌లోని కొన్ని డైలాగ్స్ కు 'కన్నప్ప' టీమ్ హర్ట్ అయిందని తెలిసింది. తెలిసిన వెంటనే ఈ వీడియో చేస్తున్నాం. ఆ డైలాగ్స్ ఉద్దేశపూర్వంగా చేసినవి కాదు, అది తప్పుగా కన్వే అయింది. వెంటనే మేము ఆ సన్నివేశాలను సినిమాలో నుండి తొలగించాం.చిరు, బాలయ్య, వెంకటేష్, అల్లు అరవింద్ గారి రిఫరెన్స్ లను పాజిటివ్ గా తీసుకున్నాం. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే సారీ. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటాం. మేమంతా ఓ కుటుంబంలా ఉంటాం. ఒకరిని ఒకరం బాధపెట్టుకోవాలనే ఉద్దేశం నాకు లేదని వీడియో రిలీజ్ చేసాడు శ్రీ విష్ణు.

## ఆచితూచి అడుగులేస్తున్న

# విశ్వక్‌సేన్

టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టె-÷-టంల్గ÷న్మెట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయిడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.

# వేవ్స్ సమ్మిట్‌లో ఒక్కటైన తారలు

నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్,రణ్‌బీర్ కపూర్,దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written